
# కాలం అతికిన మనసులు

**చక్రవర్తి రంగస్వామి**



సుందరానికి రాత్రి పడక గదిలో మళ్ళీ చెప్పింది లలిత ఖండితంగా "ఈ ఇంట్లో ఇక వుండలేం" అని.

"ఉండలేం" అంటే, తమ ఇద్దర్నీ కలుపుకొని అన్నమాట.

ఆ మాటలు లలిత మొదటిసారిగా అన్నప్పుడు, తను అతి గాఢంగా ప్రేమిస్తున్నప్పటికీ, సుందరానికి లలిత మీద అసహ్యాన్ని కలిగించాయి.

...లలితం టే ఉండలేక పోవచ్చు. తనను కని పెంచిన తల్లి దగ్గర తను వుండలేడా! "ఏం మాటలివి!" అని ఆశ్చర్యపడ్డాను.

చాలా రోజులుగానే లలిత వేరే కాపురం పెడదామని పోరు పెడుతోంది. పోరు పెట్టినప్పుడల్లా, లోపల బాధ పడుతూనే, పైకి తల్లిపైన జాలి నిండిన కంఠంతో– "మనమే వీలాగో సర్దుకుపోవాలి. ఆమె పెద్దది... స్వభావం మార్చుకోలేదు... మనం మాత్రం ఎక్కడికో, కాని చోటుకు పోయి ఏమి సుఖపడగలం చెప్పూ!" అంటూ వుండేవాడు అనునయంగా, ఆమె కళ్ళలోకి ప్రేమగా చూస్తూ "ఓరుకో గుర్ర" అన్నట్టు.

అంతతో ఆగకుండా, ఇంకా, "ఐనా, నా మీద ప్రేమకొద్దీ "ఉండలేం" అంటున్నావు కానీ, నేనెందుకుండలేనూ? నీవు వుండలేకపోవచ్చు ఆమె నీకు అత్త కనుక. నాకు 'అమ్మ' అని మర్చిపోయావా?" అని అనేవాడు చిరునవ్వుతో,

"ఏమీ మరచిపోలేదు. ఆమె నన్నూ తన బిడ్డను చూసుకున్నట్టు చూసుకుంటే, నేను మాత్రం వుండకుండలేనూ?" అన్నది చెమ్మగిల్లిన కళ్ళతో. ఎర్రబడ్డ నేత్రాలతో.

తనను ప్రేమిస్తూ, తనవే సేవించ బడే లలితను ఆ స్థితిలో సుందరం చూసి బాధపడ్డాడు.

ఎంత ప్రయత్నించినా, ఎన్ని రోజులైనా ఈ విషయంలో లలిత మారినేలేదు పట్టు వదిలిపెట్టకుండా. సుందరాన్ని ఎక్కువగా ఒత్తిడి చేస్తుండడంతో అతనిలో క్రమంగా ఓర్పు తగ్గిపోయింది.

రాత్రి లలిత మరింత ఖండితంగా, చివరిసారిగా చెప్పడంతో, అతనికి వొళ్ళు తెలియని కోపం వచ్చింది.

"నీవిక ఈ యింట్లో వుండలేనన్నావు నేను మాత్రం [illegible]?–" వెంటనే అద్దె కొంప వెతకటం తప్ప అన్య

ఢీక తల్లి తండ్రీ, కొడుకూ కోడలూ వేస్తారు కాపురాలు! లోకం నవ్విపోతుందని నీ కెందుకు తోచదు! ఐనా, నా భ్రమకానీ, నీకు లోకం తీరు ఏమి తెలుసునని?" అన్నాడు మండిపడుతూ.

ఆ మాటలు సుందరం ఎంతో కోపంతో అంటున్నా, ఆ కోపానికి వెనుక వ్యక్తపరచలేని బాధ– తల్లిదండ్రులకు వీడిపోవటం యిష్టం లేని బాధ– కూడా వుందని, లలితకు తెలుస్తూనే వుంది. ఐనా, ఆమె వెనుకడుగు వేయదల్చుకోలేదు. ఇంట్లో అత్తగారి చేతిలో తను పడుతున్న బాధను భర్త అర్థం చేసుకోలేదన్న నిర్ణయానికి వచ్చింది.

తన మనస్సులోని కష్టాన్ని, ఆవేదనను లలిత గ్రహించక పోతే, తాము వేరుగా వుంటే కష్టనష్టాలు, అప్రతిష్ఠ తప్పవని తెలిసేలా చెప్పడానికే అతనంత ఆవేశంతో మాట్లాడుతున్నాడు.

అతనా విధంగా వ్యక్తం చేస్తున్న బాధా, కోపమూ, అతననుకున్నట్లు లలితలో అవగాహనను కలిగించలేక పోగా, పైపెచ్చు ద్వేషాన్ని కలిగించాయి.

"ఐతే, వేరు కాపురానికి నేరమంతా నాదేనా?" అన్నది లలిత నిష్ఠూరంగా.

"ఎందుకౌవుతుంది? వాదే అవుతుంది భగ్నము కనుక" అన్నాడు అదే ఆవేశంతో, వ్యంగ్యంగా.

లలితక్కూడా కోపం వచ్చి, మాట్లాడకుండా ఊరుకుంది, బుంగమూతి పెట్టి.

సుందరానికి తను నోగు కలిగిందిక ఏమీ తేవపించి, విస్ఫ... డి.

ఇదివరలో కొన్నిసార్లు అమ్మతో లలితను ప్రేమగా చూడమనీ, ఆమె పుట్టింటి అలవాట్లూ, పద్ధతులూ నీకు నచ్చక పోయినా క్షమించి క్రమంగా మార్పు తీసుకు రమ్మనీ నెమ్మదిగా చెప్పి చూశాడు. కానీ, ఆమె సుందరం మాటలను అపార్థం చేసుకుని అతను లలిత మనిషి అయినాడనీ, తానింత కాలం పెంచిందీ ఊరకే గాలిలో కలిసి పోయిందనీ అంటూ భోరున ఏడ్వసాగింది.

సుందరం నిశ్చేష్టుడైనాడు.

ఈ సంఘటన జరిగిన రోజునే బాధతో ఏదో నిశ్చయానికి వచ్చినట్లు కనబడ్డాడతను.

ఆ పరిస్థితుల వేడిలో, మర్నాడే అద్దె యిల్లు దొరికించుకుని, లలితతో బయటికి నడుస్తున్నాడు, ఇష్టం లేకపోయినా.

ఇదంతా చూసి అనంతలక్ష్మమ్మ "ఎక్కడికిరా నాయనా?" అని దీర్ఘం తీస్తూ అడిగింది.

"అదే, యింటికి"

"ఎందుకూ?"

"నీ కోడలు, నీవూ, ఒకరికొకరు దూరంగా వుంటే మంచిదని!"

"అలాంటప్పుడు నీ వెవరికి దూరంగా వుంటావు?" అని సూటిగా అడిగి, కళ్ల

## ఇంటింటికి భోజనం!

జపాను దేశంలో ప్రస్తుతం "వంటింటో విప్లవం" ప్రారంభమైంది. చాలా మంది గృహిణులు కిరాణా కొట్లను, వంట సామగ్రిని వదిలేసి, వండివార్చిన ఆహారానికే అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఈ వండిన ఆహార పదార్థాలను నేరుగా ఇంటింటికి తీసుకొచ్చి అందిస్తారు. సుమారు పదిహేను లక్షల కుటుంబాలు- మూడు పెద్ద కంపెనీలు, మరికొన్ని చిన్న కంపెనీల మీద తమ ఆహారానికై ఆధారపడి వున్నారు. ఇది కేవలం పట్టణ ప్రాంతాలలోనే కాక గ్రామ ప్రాంతాలలో కూడా రైతుల భార్యలు తరచుగా వీరికి ఖాతాదారులైనారు. దీనివలన చాలా శ్రమ మిగులుతుందని వీరు భావిస్తున్నారు. రంగు రంగుల బొమ్మలతో, ఆకర్షణీయంగా వున్న కేటలాగు నుండి తమకు కావలసిన పదార్థాలను ఒక్కసారి టెలిఫోనులో చెబితే చాలు! గుమ్మం ముందర ప్రత్యక్షమౌతాయి.

లోకి చూస్తూ– "ఐతే ఇదంతా నా వల్లనేనా?" అని అడిగింది.

"చూడమ్మా! నీ వల్లా కాదు, లలిత వల్లా కాదు; అంతా నా వల్లనే" అంటూ తలదించుకున్నాడు, తాను ఏది చెప్పినా ఆమె అర్థం చేసుకోదన్న నిరాశతో.

"ఔను, అదుపులో వుంచడం చేతకానప్పుడు అలా అనుకోక తప్పదు మరి."

"ఏమో నమ్మా! నీ యిష్టం వచ్చినట్లు అను" అని, యిక ఆమెతో మాట్లాడకుండా బయటికి నడుస్తున్నాడు. లలిత నిండా పమిట కప్పుకొని తల వంచి నెమ్మదిగా అంగలు వేస్తోంది.

లక్ష్మీనారాయణగారికి ఇదేమిటో అర్థం కాలేదు. హఠాత్తుగా ఏదో ముంచుకు వచ్చినట్లు మాత్రం తోచి, బయటికి నడుస్తున్న కొడుకు వెంట ఆదుర్దాగా తడబడుతున్న అడుగులతో నడుస్తూ, అతని ముఖంలోకి చూస్తూ వణకుతున్న కంఠంతో అడిగారు –

"ఎక్కడికి? ఎందుకూ? నాతో చెప్ప కూడదట్రా సుందరం?"

"ఇందులో ఎవరికి తెలియందేముంది నాన్నా? అత్తా కోడలూ ఒక యింట్లో వుండలేక పోవడం లోక సహజం— ఎంతో సంస్కారం వుంటే తప్ప మనింట్లో అంత సంస్కారం లేదు. అదే సంగతి. అంతకంటే ఏమీలేదు."

"అయితే అందుకోసం యింట్లోంచి, వెళ్ళిపోవాలా?"

లక్ష్మీనారాయణగారి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. శరీరం కంపించింది.

అప్రతిభుడై, సుందరం ఏమీ చెప్పలేక పోయాడు.

"అత్తా–కోడలు ఘర్షణ ఎప్పుడూ వుండే పాత పాటే గదట్రా! ఈ కాస్త దానికే ఇంతపనా?... పదమ్మా లలితా! నా మాట విని, ఇంట్లోకి పద!... మీకింకా చిన్నతనం. మీరేమి చేస్తున్నదీ ఇప్పుడు తెలియదు. అంతా మించిపోయాక– అప్పుడు– తెలుస్తుంది. చేతులు కాలాక, ఆకులు పట్టుకున్నట్లుంటుంది... ఊఁ, వెనక్కి తిరగండి, ఇంట్లోకి పదండి!" అని లేని శక్తిని తెచ్చుకుని, దృఢ స్వరంతో అన్నారు. తన మాట ఈ పరిస్థితిలోనైనా వింటా రన్న నమ్మకం ఆయనలో ఏ మూలో చివరి ఆశగా వుంది.

కానీ, ఉహూఁ. ఆయన మాట పనిచెయ్య లేదు. ఆ ఉప్పెన ఆగిపోలేదు. ముంచు కొచ్చింది.

...అలా స్వంత ఇల్లు వదలిన సుందరం, ప్రవాహంలో కొట్టుకు పోతున్నట్లు తన తాలూకా, జిల్లా కూడా వదలి, చివరకు రాష్ట్ర రాజధాని చేరుకుని, అతి కష్టం మీద ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం సంపాదించుకుని, కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు.

ఒకదాని వెంట ఒకటిగా రోజులు గడిచి పోతున్నాయి.

## 2

కోడలితో కలిసి కొడుకు ఇంట్లోంచి వెళ్ళి పోవడం లక్ష్మీనారాయణగారిమీద చాలా పెద్ద దెబ్బ కొట్టింది వాళ్ళటు వెళ్ళగానే అగాధ శోకంతో దశరథుడిలా కూలి పోయారు. అనంత లక్ష్మమ్మ ఆయనచెయ్యి పట్టుకుని, నిర్జీవమైన బరువును మోస్తున్నట్లు, విసుగ్గా లోపలికి తీసుకుపోయింది.

అప్పటి నుంచీ, ప్రతి రోజూ ఉదయమే లక్ష్మీనారాయణ, అనంతలక్ష్మమ్మల మధ్య యిదే విషయం మీదుగా ఘర్షణ ప్రారంభమై, అర్ధరాత్రి వరకు పరాకాష్ఠ నందుకునేది. వాళ్ళు నిద్రపోయిన కొంచెంసేపు మాత్రమే, యిల్లు సద్దుమణిగేది. మళ్ళీ ఉదయమే ఘర్షణ మొదలయ్యేది.

లక్ష్మీనారాయణగారికి మొదటి నుంచీ పుత్రప్రేమ ఎక్కువ. దాన్ని అతి గారాబం అని అందరూ ఆక్షేపించేవాళ్ళు. అందుకాయన తేలిగ్గా నవ్వేసేవారు.

ఇప్పటికీ ఆ ప్రేమ పదిలంగా అలాగే వుంది ఆయనలో. కోడలు కాపురానికి వచ్చినా, చెక్కు చెదరలేదు. పైగా కోడల్ని కూడా తన కూతురన్నంత ప్రేమగా చూసుకునేవాడు.

సుందరం పెద్ద చదువుల జోలికి పోలేదు ఉద్యోగం కోసం ప్రాకులాడనూ లేదు. పెద్ద ఆస్తి లేకపోయినా, తిండికి కొదవ లేదు. అదీగాక, పెద్ద చదువులు చదివి, ఉద్యోగం పేరుతో ఎక్కడికో వెళ్ళి అయినవాళ్ళకు అందుబాటులో వుండలేక పోవటం లక్ష్మీనారాయణగారికి సుతరామూ ఇష్టంలేదు.

అయితే, అనంతలక్ష్మమ్మ సుందరాన్ని ప్రేమించలేదని కాదు. కానీ, కోడలు వచ్చినప్పటినుంచీ, ఆమెలో చాలా మార్పు వచ్చింది. లలిత ఆమెను మొదట 'అమ్మా' అని పిలిచేది ఆప్యాయంగా. క్రమంగా పని పాటల పట్ల అసంతృప్తి ప్రకటించటం, కఠినంగా శాసించటం, సాధించడం ప్రారంభించడంతో అత్తగారియందు లలితకున్న గౌరవం తగ్గి, వేలిక భావం కలగడం మొదలైంది. చివరకు యిద్దరూ ప్రత్యర్థులైనారు. ఒకరిమీద ఒకరు సుందరంతో చాడీలు చెప్పుకోసాగారు. చివరికి సుందరం సమర్థించడం లేదు కనుక ఇద్దరికీ అసంతృప్తి కలిగింది. అతను— "వేరే వుండక తప్పదు" అనే నిర్ణయానికి వచ్చింది లలిత. అందుకే ఆమె అంతగా పోరింది భర్తతో.

లక్ష్మీనారాయణగారికి ఎలాంటి కిజ్జాలూ పనికిరావు అయినా, ఆయనది అధికారం చెలాయించే తత్వం కాదు కనుక, ఆయనకు ఆ ఇంట్లో ఎవరూ భయపడవలసిన పనిలేదు. అందుకే అనంతలక్ష్మమ్మకు బోలెడంత వాక్స్వాతంత్ర్యం ఉంది.

"సుందరం లలితతో కలిసి వెళ్ళి పోయాడు. కనుక సుందరం లలిత మనిషి! ఇక తనకు సుందరం మీద ప్రేమ వుండి ప్రయోజనం ఏమిటి?" అనుకున్నది అనంతలక్ష్మమ్మ.

కానీ లక్ష్మీనారాయణ గారికి లలిత మీద ద్వేషం కలగనూ లేదు, సుందరం మీది ప్రేమ తగ్గనూ లేదు.

వృద్ధుడైన లక్ష్మీనారాయణగారు భార్యతో జరుగుతున్న నిత్యఘర్షణతో, పుత్రవియోగ దుఃఖంతో బ్రతుకలేక పోతున్నారు. కొంతకాలం ఓర్పుకుంటే, అంతా సర్దుకుపోయే విషయాన్ని పెద్ద సమస్యగా తయారుచేసి, వేరే కాపురం పెట్టే స్థితికి వాళ్ళను తరిమిందని భార్య మీద ఆయనకు కోపం.

## 3


సుందరం నిత్యజీవితం శ్రమపడి సంపాదించి తెచ్చి భార్య చేతికిచ్చేంతవరకే పరిమితమైపోయి, మిగతా అన్ని పనులూ చూసుకునేంతవరకూ లలిత దినచర్య విస్తరించింది. దానితో ఆమెకు లోకజ్ఞానం, సహనం, ఇతరులతో మర్యాదగా మాట్లాడవలసిన తీరూ తెలిశాయి.

ఇప్పుడు వాళ్ళకు ఒక పిల్లవాడూ, ఒక పిల్లా.

తనూ తండ్రి కావడంతో సుందరానికి తనను నాన్న ఎంత గోముగా పెంచాడో ఇప్పుడూ జ్ఞాపకం వచ్చేది. ఇప్పుడూ నాన్నకు తనమీద అంత ప్రేమా వున్నదని తెలుసు. అప్పుడప్పుడూ తల్లిదండ్రుల మీద గాలి మళ్ళి అనేక ఆలోచనలు చెలరేగేవి. తనొక దుస్సంఘటనకు గురైనట్లూ, తను చేసింది పెద్ద పొరపాటే అన్నట్లూ అనిపించేది. తల్లిదండ్రులకు తానేదో తీరని అన్యాయం చేసినట్లు తీవ్రమైన వ్యధ అతని మనస్సు పొరల్లో తరచూ కలకవేస్తూ వుండేది.

ఇలా వుంటూ వుండగా ఒకనాడు సుందరానికి టెలిగ్రాం వచ్చింది. రాత్రి ఇంటికి రాగానే చూసుకొన్నాడు. నాన్నకు జబ్బుగా వుందనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ అమ్మ యిచ్చిన టెలిగ్రాం అది

ఆ రాత్రంతా నాన్న గురించిన ఆలోచనలతో సుందరానికి నిద్రపట్టలేదు భయమూ, దిగులూ వేశాయి. దుఃఖం ముంచుకొచ్చింది. తనూ, లలితా ఇంట్లోంచి బయటికి వస్తున్నరోజు తన ముఖం చూస్తూ, వణుకుతూ తనతో పాటు అడుగులు వేస్తూ— "మీరింకా చిన్న పిల్లలు. ఏమి చేస్తున్నదీ మీకు తెలియదు. వెనక్కి తిరగండి. పెద్ద



**ఆంధ్రపత్రిక**
దినపత్రిక చదవండి.
• సాహిత్య సేవకు
•• సాహిత్య స్థాయికి
• తాజా వార్తలకు
•• కొత్త శీర్షికలకు
చదవండి!

సినిమా హీరోలు
ఇప్పుడు తెలుగు సినిమాలలో ప్రముఖంగా నటిస్తున్న పన్నెండుమంది హీరోల సినీజీవిత విశేషాలుగల పుస్తకం కావాలంటే, 3 రూ.లు. పాత కొత్త నటీనటుల, దర్శకుల, రచయితల, సినీ నిర్మాణ సంస్థల అడ్రసులుగల పుస్తకం కావాలంటే, 2 రూ.లు. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.
వై. కే. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ—2.
Suvarna

హస్తప్రయోగము • నపుంసకత్వము
సెక్సుహాస్పిటల్

దుర్వ్యసనాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, ఏలూరు రోడ్, విజయవాడ-2.(A.P.)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స
VTS/P/84

పురుషులకు ధీటైన రూపంకోసం
శీతల్ వెర్వెల్
బనియన్లు డ్రాయర్లు
లక్ష్మీగణేశ్ వారి విశిష్ట ఉత్పాదన

వాణ్ని, నామాటవిని ఇంట్లోకి నడవండి" అని అనడం అతనికి వినిపిస్తూ, దృశ్యం కనిపిస్తూన్నట్టుంది. నాన్న ఆకృతి-తనూ, లలితా, అమ్మా చేసిన గాయాలతో దీనంగా వెనుదిరిగి, చీకటి మబ్బుల్లోకి వెళ్తున్నట్టు కనిపించింది.

ఎలాగో తెల్లవారింది. ఆఫీసుకు వెళ్లి సెలవడిగి, అడ్వాన్సు తీసుకొని, రాత్రి రైల్లో ఊరికి బయలుదేరి, మర్రోజు మధ్యాహ్నానికి చేరుకున్నాడు.

ఇల్లు తుఫాను అనంతరం సొమ్మసిల్లి పడివున్న ఊరులా హృదయ విదారకంగా వుంది. ఇంటినిండా మనుషులు. నాన్నజాడ మాత్రం కనపడలేదు. భయంకరమైన నిశ్శబ్దం ఆవరించి వుంది. అక్కడ చేరిన వారందరూ తనను పితృద్రోహిని చూస్తున్నట్టు, చూస్తున్నారనిపించింది. కళ్ళు చెమ్మగిల్లాయి. దుఃఖం పొంగి పొరలి వస్తోంది.

ఇంతలో శేషాద్రి మామయ్య, దగ్గరి కొచ్చి నెమ్మదిగా చెప్పాడు— టెలిగ్రాం యిచ్చిన కొంతసేపటికే నాన్న శాశ్వతంగా కన్ను మూశాట్ట. జరుగవలసిన తతంగమంతా శేషాద్రి మామయ్యే జరిపించాట్ట. "నీవు ఇప్పటి కొచ్చావ్, నీకష్టం ఏమిటో" అని.

సుందరానికి అది వింటూంటే ఏడుపు ముంచుకొచ్చింది. కన్నీళ్ళతో చిన్నపిల్లవాడిలా అమ్మ దగ్గరికెళ్ళి కూచున్నాడు.

అమ్మ ఏడుస్తూ, కళ్ళు తుడుచుకుంటూ కూర్చుంది. సుందరానికి ఏడుపు రావటం తప్ప, అమ్మతో ఏమిమాట్లాడాలో తెలియటంలేదు. దుఃఖంలో మునిగివున్న ఈ అమ్మ, తాము ఇల్లు వదిలిపెట్టి వెళ్లే ముందు తనను అసహ్యించుకుంటూవున్న అమ్మ కాదు అనిపించింది.

అశ్రువులు నిండిన కళ్ళతో అనంతలక్ష్మమ్మ, కొడుకు వేపు అదేపనిగా చూస్తోంది దయగా.

తన కొడుకు పసిపిల్లవాడిలా, తండ్రి కోసం ఏడుస్తున్నాడు. అది చూసి, ఆమె హృదయం తరుక్కుపోతోంది. ఆమెలో ఏదో పెద్ద మార్పు అలజడితో ప్రారంభమైంది.

ఇంత ఏడ్చినా ఇకరాని తండ్రి కోసం ఆరాటపడుతున్న కొడుకుమీద జాలి ముంచుకొచ్చింది. తండ్రి మీద అంత ప్రేమ వున్నవాడు, ఇలా వదిలి వెళ్ళాడు? ఇలా వదిలివెళ్ళినా, తండ్రి మీద ఇంత ప్రేమ వుందా? మరి తల్లి అయిన తన మీదా ఇంత ప్రేమ ఉండదా?... తప్పకుండా ఉంటుంది. ఉన్నా ప్రకటించటానికి చేతగాని పసిహృదయాలు, యువకుల్లో వృద్ధుల్లో కూడా ఉంటాయేమో!... తన హృదయమూ అలాంటిదేమో ననిపించింది. సుందరం మీద తనకు ప్రేమ లేకపోలేదు; ఉన్న ప్రేమను ప్రకటించటమూ చేతకాలేదు. తదనుగుణంగా ప్రవర్తించటమూ చేతకాలేదు. లలితను తాను సహజంగా, ఆడపిల్లకు తల్లిలా, ఎందుకు చూడలేకపోయిందో! అదే తన తప్పు. లలిత పట్ల తన అసహజ ప్రవర్తనను ఆమె జ్ఞాపకం చేసుకుంది. తనమీద తనకే అసహ్యం కలిగింది. సిగ్గనిపించింది! ఇంత విపద కలిగిన తరువాత ఇప్పుడు మాత్రమే, తనకు తన తప్పు తెలిసివచ్చిందనిపించింది. తన ప్రేమకు ప్రతిబింబాలను తనే హింసించింది! ఎంత పెద్ద పొరపాటు!! "ఎలా సవరించుకోవడం?" అని ఆమె ఆలోచిస్తోంది లోతుగా.

## 4

సుందరం తండ్రి పోయిన సంగతి భార్యకు వెంటనే టెలిగ్రాం కొట్టాడు. తను కిది గొప్ప ఆపదనిపించి ఆమె మనస్సు విలవిల్లాడిపోయింది. వెంటనే తిరిగివస్తాననే ఉద్దేశ్యంతో పిల్లల్ని ఇంటి పక్కనే వదిలి అత్తగారి ఊరికి బయలుదేరింది.

వచ్చిన లలిత విషాద వదనంతో అత్తగారి దగ్గరికెళ్ళి కూర్చుంది. తనకు తెలియకుండానే చేతులు జోడించి నమస్కారం చేసింది. ఆమె తల వంచుకొని, కళ్ళు తుడుచుకుంటుంది.

లలిత, అత్తగారినుండి మొదట టెలిగ్రాం రావటం, భర్త బయలుదేరి రావటం, మామగారు కోలుకుంటాడనవచ్చు ననుకుంటూండగా భర్త పంపిన టెలిగ్రాం రావటం, పిల్లల పరీక్షలు, కష్టసుఖాలూ, అరమరిక లేకుండా వివరించి చెప్పింది.

అత్తగారు మౌనంగా అంతా వింటూ వుంది.

లలిత బయలుదేరి వచ్చేటప్పుడు గతం తాలూకు ఏ 'ద్వేషం' తన మనస్సులో లేకుండా జాగ్రత్తగా చూసుకొని మరీ వచ్చింది. మామగారు పోయినందుకు తన మనస్సులో ఇంత విచారం కలగడం, అత్తగారి మీద ఇంత సానుభూతి కలగడం — తనలో ఆరోగ్యవంతమైన మార్పుగా ఆమె గుర్తించింది. ఈ గుర్తించ గలగడంతో తాను మానసికంగ ఎంతో ఎదిగినట్టు ఆమె అనుభూతి పొందింది. ఈ ఎదుగుదల తనూ, భర్తా కలిసి వేరే వుండటంలోని అనుభవాల వల్ల కలిగిన మేలు అని ఆమె తెలుసుకున్నది. అత్తవారింట్లో వున్నప్పుడు అదేది! చాలా చిన్న ప్రపంచం. దాంట్లో తిండీ, నిద్రా, సాధింపూ, వ్యధ వరకే పరిమితంగా వుండేది. తరువాతి అనుభవంలో మరింత విశాల ప్రపంచం పరిచయమయింది. అక్కడ ఎలాంటి ఇరుకూ లేదు.

అదంతా ఇప్పుడాలోచిస్తే, తనలో అప్పుడు సహనం, కొరవడడం స్పష్టంగా తెలుస్తునే ఉంది. బహుశా ఇప్పుడైతే, లోకజ్ఞానంవల్ల ఎదిగిన మనస్సుతో, అంత తొందరపడి వుండేది కాదు. ఇప్పుడు తనలోకి, ఇతరులను క్షమించే శక్తీ, తన తప్పులను గుర్తించి ఒప్పుకుని క్షమించమని కోరే శక్తీ, ప్రవేశించాయని అనుకుంది.

## 5

కర్మకాండ యథావిధిగా పూర్తయింది. బంధువులందరూ వెళ్ళిపోయారు. అనంతలక్ష్మమ్మ సుందరాన్ని ఇక్కడే వుండిపొమ్మని యేమీ అనలేదు. ఆమె ఆంతర్యం ఏమిటో సుందరానికిగానీ, లలితకుగానీ బోధపడలేదు. ఆమె పట్టుదల స్వభావం సుందరానికి తెలిసిందే! తనమీద వాత్సల్యం లేదని లలితకూ తెలిసిందే.

సుందరం అమ్మ దగ్గర కూర్చుని వున్నప్పుడే శేషాద్రి మామయ్య ఇలా అన్నాడు—

"పది రోజులపాటు నువ్విక్కడుంటే, నేనొకసారి మా వూరు వెళ్ళి తొందరపనులు చూసుకొని వస్తాను. నువ్వెలాగూ హైదరాబాదులో వుండేవాడివే. నేనూ, మా ఆవిడా ఎలాగూ మా అక్కను కనిపెట్టి చూసుకుంటూ వుండక తప్పదు."

సుందరం ముఖం వెలవెల పోయింది. అయినా, వెంటనే తేరుకుని— "అమ్మ వుండడంటే ఇక్కడే వుండిపోవాలని, లేదా నాతో వచ్చి తీసుకు పోదామనే వచ్చాను" అన్నాడు దృఢంగా.

"ఏమిటీ! విశేషం లాంటి ఉద్యోగం వదులుకొని వచ్చి, ఇక్కడే వుండిపోతావా? ఇక్కడుండి ఏం బావుకుంటావ్? మీ అమ్మకు ఏమంత ఆస్తి వున్నదని ఆశపెట్టుకున్నావ్?" అన్నాడు శేషాద్రి మామయ్య కఠినమైన గొంతుతో.

ఇంతలో అనంతలక్ష్మమ్మ కొడుకువేపు చూస్తూ ఇలా అన్నది—

"చూడు సుందరం! నువ్వు కుటుంబంతో ఇక్కడే వుంటే, మనకున్నది తినటానికే చాలదు. ఎలాగూ అక్కడ సుఖంగా

---

### భయం

బ్యానెట్ ఫ్రేము కారు వెనక
బ్యానెట్ మీద కూచుని ఫోటో దిగితే
ఏ విన్నర్‌లా ఉంటాము...
పైజామా లాల్చీవేసుకుని
షైరు కెళ్ళామంటే
కుర్రజమీందార్లా ఉంటాము...
మైకులో లెక్చర్ దంచానంటే
పండిత పామరులంతా ఫిదా...
ఫైళ్ళముందు కూచున్నామంటే
అరగంటలో అరవై ఫైళ్ళు క్లోజ్
చేస్తాం...
దినవెచ్చాలు తెమ్మనే
బెటర్ హాఫంటేనే భయం!

— 'లెఫ్టినెంట్ కేషన్'

---

సంపాదించుకుంటున్నావు. ఎందుకు చెడగొట్టుకొని వస్తావ్? నా సంగతంటావా? మామయ్య దగ్గర్లోనే వున్నాడు. నన్ను కనిపెట్టుకొనే వుంటాడు. నువ్వు అప్పుడప్పుడూ వచ్చి చూసిపోతూండవయ్యా."

సుందరానికి పై ప్రాణం పైనే ఎగిరి పోతున్నట్టయింది. అది తనను పట్టుకున్న దురదృష్టమేతప్ప, చివరి అమ్మా ఇలా మాట్లాడదనుకుని శూన్యంలోకి చూస్తూ, బరువుగా—

"నీ యిష్టం అమ్మా! నేను నీకు ఏమి చెప్పగలను? నీవెలా అంటే అలాగే! అయినా, నా దగ్గర మా అమ్మ ఉండకూడదా అమ్మా! లోకంలో ఎవరైనా, తనకూ కొడుకున్నప్పుడు, తమ్ముడూ మరిదలూ అంటూ వాళ దగ్గరకెళ్ళి వృద్ధాప్యాన్ని ప్రశాంతంగా గడపగలరా అని నా సందేహం" అన్నాడు.

ఇంతలో లలిత కల్పించుకొని, అత్తగారి కళ్ళలోకి వినయంగా చూస్తూ "అత్తగారూ! మిమ్మల్ని మా దగ్గర వుంచుకోటం మా బాధ్యత. ఇదివరకు నావల్ల జరిగిన దానికి క్షమించమని మిమ్మల్ని కోరాలని కొన్ని రోజులుగా మనస్సులో అనుకుంటూనే వున్నాను. కానీ, ధైర్యం చాలలేదు." అని గౌరవంగా అన్నది.

అనంతలక్ష్మమ్మ లలితవేపు ఆశ్చర్యంగా చూసింది.

ఆమెను పరీక్షగా చూస్తున్న లలితకు ఆమెలో తనపట్ల మునుపటంత కాఠిన్యం, వైరభావం కనపడకపోవడంతో, ఉత్సాహం హెచ్చుకుంది.

"మన ఆస్తి ప్రసక్తి లేకుండానే, నేను నిన్ను పోషించుకోగలను అమ్మా!" అన్నాడు సుందరం గద్గదకంఠంతో.

ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

సుందరానికి తన తల్లి — లలిత రాక ముందూ, వచ్చిన కొత్తల్లో ఎంత ప్రేమగా ఆప్యాయతతో చూసేదో — అంత ప్రేమగానూ, అంత ఆప్యాయంగానూ ఇప్పుడు కనిపించింది.

ఆమె కళ్ళు నిర్మలంగా, ప్రేమాభిమానాలతో నిండి వున్నాయనిపించింది ఆ దంపతులకు.

శేషాద్రి మామయ్య ముఖం పాలిపోవటం కనిపించింది.

ఆ క్షణంలో సుందరానికీ, లలితకూ, అనంతలక్ష్మమ్మగారికీ కూడా— లక్ష్మీనారాయణగారి ఆనాటి మాటలు జ్ఞాపకం వచ్చాయి.

"...వదినమ్మా లలితా! నా మాట విని ఇంట్లోకి పదా.. మీరింకా చిన్న పిల్లలు. ఏమి చేస్తున్నదీ మీకిప్పుడు తెలియదు... అంతా మించిపోయాక అప్పుడు తెలుస్తుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్టుంటుంది... ఊఁ! లోపలికి తిరగండి, ఇంట్లోకి పదండి!"

తన మాట వినకపోయినా ఆనాటి లక్ష్మీనారాయణగారి ఆశ, ఆయన లేకపోయినా ఈనాడు ఫలించింది.